teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 339 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 30 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మిస్ వరల్డ్ -2025 పోటీలకు ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



.. వివరాలు 2లో



# నేడు టెన్త్ ఫలితాలు

## మధ్యాహ్నం 1 గంటలకు మహూర్తం

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల

ఈసారి గ్రేడ్‌లతో పాటు మార్కులు

పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు, వారి పేరెంట్స్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫలితాల విడుదలకు తెలంగాణ విద్యాశాఖ ఎట్టకేలకు ముహూర్తం ఖరారు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపింది.





## వర్సిటీ పరిధిలోని విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటన

మే 1 నుంచి ప్రారంభంకానున్న సెలవులు

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): పాఠశాలలకు ఇప్పటికే వేసవి సెలవులు వచ్చేశాయ్. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు ముగియడంతో వారు కూడా హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా విశ్వ విద్యాలయాల్లో చదువుతోన్న విద్యార్థులు ప్రభుత్వ వేసవి సెలవులను ప్రకటించింది. రాష్ట్రంలోని 30 తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న

మిగతా 2 లో

# డీజీపీగా పదవిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ

సెప్టెంబర్ 6న పదవీ విరమణ కానున్న ప్రస్తుత డిజీపి

ఆ స్థానంలో కొత్త డీజీపీ నియామకంపై సర్కార్ కసరత్తు

ఏడుగురు ఐపీఎస్‌లు పోటీ పడుతున్నట్లు సమాచారం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నత పదవి అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పదవిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతోన్న డా.జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఆ స్థానంలో ఎవరిని కొత్త డీజీపీగా నియమించాలనే అంశంపై సర్కార్ ఇప్పటి నుంచే కసరత్తు

మిగతా 2 లో

## ఆర్మీ ఆధునీకరణకు విరాళాలు

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు

దేశభక్తిని ఆసరాగా చేసుకొని మేసేజ్ పంపుతూ మోసాలు

తెలంగాణ పోలీసు హెచ్చరికలు జారీ

అసత్య ప్రచారాలను నమ్మొద్దని పోలీసులు సూచనలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): ఆర్మీ ఆధునీకరణకు విరాళాలు ఇవ్వాలి అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. సైనిక సహాయ నిధికి డొనేషన్స్ పేరిట ఫేక్ వెబ్ సైట్లు క్రియేట్ చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, లింక్స్ షేర్ చేస్తూ డబ్బులు అడుగుతున్నారు. ప్రజల దేశభక్తిని ఆసరాగా చేసుకొని మేసేజ్

మిగతా 2 లో




# జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు

పైలట్ మండలాల్లో భూ సమస్యలు క్లియర్ చేస్తాం

అధికారులే ఇంటికి వచ్చి సమస్యలు తీరుస్తారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): ధరణి చట్టంతో రైతులు, ఆడబిడ్డలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తండ్రులు, తాతలు సంపాదించిన భూములను ధరణి భూతం

మిగతా 2 లో

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కీలక సమావేశం

జిల్లాల అధ్యక్షులు, పార్టీ కీలక నేతలపై సీరియస్

కమిటీలు పూర్తి చేయకపోవడంపై మండిపడ్డ రాష్ట్ర నేతలు



హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర పదాధికారులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బన్సల్ మాట్లాడుతూ జిల్లాల అధ్యక్షులు, పార్టీ కీలక నేతలపై సీరియస్ అయ్యారు. మండల కమిటీలు ఇంకా పూర్తి చేయకపోవడంపై

మిగతా 2 లో

## హైకోర్టును ఆశ్రయించిన సీనియర్ ఐపీఎస్ అధికారులు

భూదాన్ భూముల వివాదంపై సింగిల్ బెంచ్ తీర్పుపై సవాల్



.. వివరాలు 2లో

## కేటీఆర్ త్వరగా కోలుకోవాలి

సోషల్ మీడియా వేదికగా పరామర్శిస్తున్న ప్రముఖులు

ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ



.. వివరాలు 2లో

## ప్రారంభమైన EAPCET-2025 పరీక్షలు

కన్వీనర్ బి.డీన్ కుమార్ విద్యార్థులకు కీలక సూచనలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న EAPCET-2025 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే EAPCET కన్వీనర్ బి.డీన్ కుమార్ విద్యార్థులకు కీలక సూచనలు

మిగతా 2 లో




## ఆదివాసుల హక్కులను కాలరాయొద్దు



కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మంత్రి సీతక్క

ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలి

02



## పీసీ ఘోష్ కమిషన్ గడువు మరోసారి పొడిగింపు

ఈ ఏడాది మే 31 పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

# నేడు టెన్త్ ఫలితాలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు, వారి పేరెంట్స్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫలితాల విడుదలకు తెలంగాణ విద్యాశాఖ ఎట్టకేలకు ముహూర్తం ఖరారు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఫలితాలను అధికారిక వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఇక ఈసారి పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్స్‌తో పాటు గతంలో మాదిరి మార్కులను ఇవ్వనున్నారు. అలాగే, మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ కూడా ప్రకటించనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా.. ఫెయిల్ అయ్యారా.. అనేది వివరంగా ఇస్తారు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏడాది రాత పరీక్షలు 80 మార్కులకు, ఇంటర్నల్ మార్కులు 20 మార్కులను నిర్వహించారు. ఈ మేరకు మార్కుల మెమోలను జారీ చేస్తారు. అలాగే వచ్చే ఏడాది నుంచి టెన్త్‌లో ఇంటర్నల్ మార్కులను కూడా తొలగించి, మొత్తం 6 సబ్జెక్టులకు 100 మార్కుల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు.




## మే 14 నుండి 52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ బాధ్యతలు



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ గవాయ్‌ను భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా నియమించారని, ఆయన నియామకం వచ్చే నెల 14 నుండి అమలులోకి వస్తుందని కేంద్ర న్యాయ, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. జస్టిస్ గవాయ్ 52వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా పదవీకాలం వచ్చే నెల 13న ముగియనున్న ఆయన స్థానంలో ఆయన నియమితులవుతారు.

## డిజీపి పదవిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ

మొదటి పేజీ తరువాయి

మొదలు పెట్టింది. ఈ మేరకు పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితాను రూపొందించి మంగళవారం యూపీఎస్సీకి పంపింది. అయితే, అధికారుల అర్హతలు, ట్రాక్ రికార్డ్, సర్వీస్ రికార్డ్ ఆధారంగా ముగ్గురు సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్స్ పేర్లను సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి యూపీఎస్సీ తుది జాబితాను పంపనుంది. ఆ లిస్ట్ ఆధారంగానే రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనున్నారు. అయితే, రాష్ట్రంలో డీజీపీ పోస్ట్ కు గాను మొత్తం ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు పోటీ పడుతున్నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రభుత్వం యూపీఎస్సీ కి పంపిన లిస్ట్‌లో 1990 బ్యాచ్ చెందిన రవి గుప్త, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన ఆప్టే వినాయక్ ప్రభాకర్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, బి.శివధర్ రెడ్డి, డా.సౌమ్య మిశ్రా, శిఖా గోయల్ పేర్లు ఉన్నాయి. ఇక 1990 బ్యాచ్‌కు చెందిన రవి గుప్తాను రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ సర్కార్ డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆయన స్థానంలో డా.జితేందర్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఇక రవి గుప్తాకు ప్రభుత్వం హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బాధ్యతలు కట్టబెట్టారు. సీనియర్ ఐపీఎస్‌లు అయిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఇదే ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా డిసెంబర్ 19న, సీవీ ఆనంద్ 2028 జూన్‌లో, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్‌లో, బి.శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28న, డా.సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30న, శిఖాగోయల్ 2029 మార్చిన సర్వీస్ నుంచి రిటైర్ అవ్వబోతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర డీజీపీగా ప్రభుత్వం ఎవరిని నియమిస్తుందనే దానిపై సస్పెన్స్ నెలకొంది.

## ఆర్మీ ఆధునీకరణకు విరాళాలు

మొదటి పేజీ తరువాయి

పంపుతూ మోసాలకు పాల్పడుతున్నారు. అయితే దీనిని తెలంగాణ పోలీసు హెచ్చరికలు జారీ చేసింది. ఇండియా ఆర్మీ కోసం విరాళాలపై జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని తెలంగాణ పోలీసులు తెలిపారు. ఇండియన్ ఆర్మీ కోసం ఎలాంటి విరాళాలు సేకరించడం లేదు. ఇలాంటి లింక్స్ కనిపిస్తే తక్షణమే రిపోర్టు చేయాలని కోరారు. ఇలాంటి ఫేక్ మేసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు అలెర్ట్ చేశారు. ప్రజల దేశభక్తిని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు సైబర్ నేరగాళ్లు. ఇండియన్ ఆర్మీ ఆధునీకరణ కోసం విరాళాల సేకరణ అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలాంటి సమాచారం మీ దృష్టికి వస్తే రిపోర్ట్ చేయాలి. ఇలంటి మేసేజ్ లను ఫార్వార్డ్ చేయొద్దని ఫేక్ సమాచారంపై అవగాహన కల్పించాలని తెలంగాణ పోలీస్ శాఖలో పోస్టును షేర్ చేసింది.

## వర్సిటీ పరిధిలోని విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటన

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తెలంగాణ విశ్వవిద్యాలయాల పరిధిలో సోమవారం నుంచి వేసవి సెలవులను ప్రకటించారు. ఉస్మానియా విద్యార్థులకు మే 1 నుంచి 30 వరకు, మహాత్మాగాంధీ, కాకతీయ విశ్వవిద్యాలయాలకు మే 31 వరకు, శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులకు జూన్ ఒకటి వరకు సెలవులు ప్రకటించారు. పాలమూరు యూనివర్సిటీకి మే 2 నుంచి జూన్ 1 వరకు సెలవులను సవరించారు.

## ప్రారంభమైన EAPCET-2025 పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

చేశారు. పరీక్షా సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని అన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్లకు 30 నిమిషాల ముందే చేరుకోవాలని పేర్కొన్నారు. ఇక ఎలక్ట్రానిక్, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని అన్నారు. ఇక ఎప్‌సెట్ పరీక్షా కేంద్రాలు ఉన్న రూట్లలో అభ్యర్థుల సౌలభ్యం కోసం ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను నడపుతున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎప్‌సెట్ కన్వీనర్ డీన్ కుమార్ పేర్కొన్నారు. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా %జూఘాజజు%కు 3,06,796 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్ విభాగానికి 2,20,049, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 86,493, ఆ రెండు విభాలకు కలిపి 254 అప్లికేషన్లు అందాయి. ఇందులో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షల కోసం 112 సెంటర్లు ఏర్పాటు చేశారు. మే 2 నుంచి 4 వరకు జరిగే ఇంజనీరింగ్ పరీక్షల కోసం 124 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎప్‌సెట్ పరీక్షలను సెషన్ల వారీగా నిర్వహించనున్నారు. ఫస్ట్ సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ సెషన్ 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్నాయి. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ప్రయోగాత్మకంగా %జూఘాజజు% హాల్ టిక్కెట్లపై క్యూఆర్ కోడ్ ను ప్రింట్ చేశారు. దీంతో అభ్యర్థులు ఎగ్జామ్ సెంటర్లకు సంబంధించి రూట్ మ్యాప్‌ను సులభంగా తెలుసుకుని అక్కడికి సకాలంలో చేరుకోనున్నారు.

## మిస్ వరల్డ్ -2025 పోటీలకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): మిస్ వరల్డ్ -2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై మంగళవారం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, తదితరులు హాజరైన ఈ సమీక్షలో మే 10 న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 అందాల పోటీకి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న ఆదేశించారు. విభాగాలవారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పోటీలు నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు.



## బీజేపి రాష్ట్ర కార్యాలయంలో కీలక సమావేశం



మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. మే 15వ తేదీలోగా మండల కమిటీలన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. లేదంటే జిల్లాల అధ్యక్షులు రాజీనామాలు చేయల్సి ఉంటుందని సంచలన హెచ్చరిక చేశారు. నకిలీ క్రియాశీలక సభ్యత్వాలు చేయించడంపైనా మండిపడ్డారు. 13 వేల వరకు నకిలీ సభ్యత్వాలు ఉన్నాయని అన్నారు. అంతేకాదు బీజేపీ పోరాటాల్లోనూ వేడి తగ్గిందని క్షేత్రస్థాయి పోరాటాల్లో వేగం పెంచాలని చెప్పారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో అందుకు సిద్ధంగా ఉండాలని సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలకు ఏ విధంగా కౌంటర్ ఇవ్వాలో వంటి అంశాలపైనా చర్చించారు. అంతకుముందు కిషన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుట్రపూరితంగా వ్యవహరించాయని సీరియస్ అయ్యారు. పోటీ ఎమ్ఐఎమ్, బీజేపీ మధ్య ఉంటే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ ఎమ్ఐఎమ్‌కు మద్దతిచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు.

## జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు



మొదటి పేజీ తరువాయి

ఎత్తుకెళ్ళిందన్నారు. భూ యజమానుల ఇబ్బందులు తొలగించాలని ధరణిని బంగాళాఖాతంలో పడేశామన్నారు. 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను పరిశీలించి, మేధావులతో చర్చించి భూభారతి చట్టం తయారు చేశాము. భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే అధికారులు మీ ఇంటికి వచ్చి విచారణ చేస్తారు. పైలెట్ ప్రాజెక్ట్ గా నాలుగు మండలాలను సెలెక్ట్ చేశాము. జూన్ 2 లోపు ఆ మండలాల్లో భూ సమస్యలు పూర్తిగా క్లియర్ చేస్తాం. జూన్ 2నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు చేస్తాం. అధికారులే మీ ఇంటికి వచ్చి దరఖాస్తులు తీసుకొని సమస్యలు తీరుస్తారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. గత ప్రభుత్వంలో పేదల భూములను దొబ్బిన నాయకులకు దుఃఖం వస్తుందని ఫైర్ అయ్యారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే కేసీఆర్ కు దుఖం వస్తుందన్నారు. దుఃఖం వస్తుందని కపట ప్రేమ చూపిస్తూ కేసీఆర్ మొన్న యాక్షన్ చేశారని ఫైర్ అయ్యారు. తన ఉద్యోగం పోయినందుకు కేసీఆర్ కు దుఃఖం వస్తుందా? కాంగ్రెస్ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేసీఆర్ కు దుఃఖం వస్తుందా.? కేసీఆర్ కు ఎందుకు దుఃఖం వస్తుందని ప్రశ్నించారు. రెండు సార్లు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినందుకే కేసీఆర్ కు దుఃఖం వస్తుందేమోనన్నారు. ఎందుకు దుఃఖం వస్తుందో కేసీఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## పీసీ ఘోష్ కమిషన్ గడువు మరోసారి పొడిగింపు



హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ఈ ఏడాది మే 31 వరకు గడువు పెంచుతూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 100రోజుల్లో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తొలుత 2024 మార్చి లో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆయా కారణాలతో విచారణ కంటిన్యూ అవుతూ ఉంది.ఇప్పటికే పలు సందర్భాల్లో గడవు పొడిగించిన ప్రభుత్వం తాజాగా మరోసారి పెంచింది. ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. దాదాపు 90 శాతం నివేదిక సైతం కమిషన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తుది దశ విచారణలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొంతమంది పెద్ద నాయకులను కూడా పిలిచే అవకాశముందని తెలుస్తోంది.

## హైకోర్టును ఆశ్రయించిన సీనియర్ ఐపీఎస్ అధికారులు




హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): సీనియర్ ఐపీఎస్ అధికారులు మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. భూదాన్ భూముల వివాదంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులకు చెందిన భూదాన్ భూములను ఈ నెల (ఏప్రిల్) 27 నుంచి నిషేధిత జాబితాలో పెట్టాలని 2025, ఏప్రిల్ 24న హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. కాగా, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామం సర్వే నంబర్ 181, 182, 194, 195లోని భూదాన్ భూములు అన్యాక్రాంతం అయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇందులో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పేర్లు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నాగారంలోని భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరపాలంటూ మహేశ్వరం మండలానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఉన్నతాధికారులు ఫోర్జరీ పత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బినామీ లావాదేవీలతో చట్టవిరుద్ధంగా భూదాన్‌భూములను బదలాయించారని పిటిషన్లో పేర్కొన్నారు. అంతేగాకుండా భూదాన్ చట్ట, తెలంగాణ భూదాన, గ్రామదాన నిబంధనలు-1965కు విరుద్ధంగా పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు సొంత పేర్లతోపాటు కుటుంబసభ్యుల పేర్లతో కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఇందులో పెద్ద పెద్ద అధికారుల ప్రమేయం ఉండటంతో కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని కోరారు. ఈ పిటిషన్‌ను 2025, ఏప్రిల్ 24న జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామం సర్వే నంబర్ 181, 182, 194. 195లోని భూదాన్ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తోపాటు సబ్‌రిజిస్ట్రార్లకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. భూదాన్ భూముల అక్రమాల్లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లతోపాటు ఉన్నతాధికారులపై ఆరోపణలున్న నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి అవకాశం ఉందని, దీంతో నిషేధిత జాబితాలో చేర్చాలని తాము విచక్షణాధికారంతో ఆదేశిస్తున్నామని హైకోర్టు పేర్కొంది. తదుపరి ఆర్డర్స్ ఇచ్చే దాకా ఈ ల్యాండ్స్‌ను అన్యాక్రాంతం చేయరాదని, వీటిపై ఏ ఒక్క లావాదేవీని జరపడానికి వీల్లేదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో పెద్దాఫీసర్లు ఉండటంతో పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి పిటిషనర్‌ను అనుమతించొద్దని రిజిస్ట్రీకి స్పష్టం చేసింది. భూ అన్యాక్రాంతం ఆరోపణలు ఎదుర్కొంటున్న 27 మంది అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఇందులో ఐపీఎస్ మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వీరు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్‌కు వెళ్లారు.

## కేటీఆర్ త్వరగా కోలుకోవాలి



హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): జిమ్ లో వర్కౌంట్ చేస్తుండగా గాయపడిన కేటీఆర్ కు పలువురు ప్రముఖులు, బీఆర్ఎస్ నేతలు, ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా పరామర్శిస్తున్నారు. కేటీఆర్ త్వరగా కోలుకుని త్వరగా తిరిగి మంచి ఆరోగ్యం, బలాన్ని పొందాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. బండి సంజయ్ పోస్టుపై స్పందించిన కేటీఆర్ థాంక్యూ బండి సంజయ్ గారు అంటూ రిప్లయ్ ఇచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పరామర్శిస్తూ సోదరుడు కేటీఆర్ త్వరగా కోలుకోవాలని వైద్యుల సూచనలకు అనుగుణంగా తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కేటీఆర్ కు గాయమైన సంగతి తెలిసి బాధపడ్డాను. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుని, త్వరగా కోలుకోవాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. కేటీఆర్ త్వరగా కోలుకోవాలంటూ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. వీరందరి ట్వీట్లకు కేటీఆర్ రిప్లయ్ ఇచ్చారు.

## ఆదివాసుల హక్కులను కాలరాయెుద్దు

**కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మంత్రి సీతక్క**

**ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలి**

**పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది**

**సీతక్కతో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు భేటీ**

హైదరాబాద్, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): ఆదివాసుల హక్కులను కాలరాయొద్దని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కతో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు తదితరులు భేటీ అయ్యారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని ప్రతినిధులు మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేశారు. వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రిగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తుండటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ప్రతినిధులు వెల్లడించారు. ఇందుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారని, ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని, అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఆదివాసీల ప్రయోజనాలు దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా ఉండాలన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని మంత్రి సీతక్క తెలిపారు.



# ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి

**బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి**



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితిలో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయంగా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్థల వల్ల వేరుగా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పౌరులు జాగ్రత్తగా ఉండాలి: సైబర్ నేరాలు, రోడ్ భద్రతపై ఎస్సై అవగాహన



పెద్దమండడి ఏప్రిల్ 29 తీన్మార్ న్యూస్ : సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని పెద్దమండడి ఎస్ఐ శివకుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మార్కెట్లోని ప్రజలతో ఎస్ఐ మాట్లాడుతూ. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.అలాగే రహదారి నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చని . వాహనదారులు ప్రయాణిస్తున్నప్పుడు సైన్ బోర్డులను గమనిస్తూ వెళ్లాలని ఎస్సై సూచించారు. అతి వేగం అనర్థాలకు దారితీస్తుందన్నారు. వాహనం నడిపేటప్పుడు ఇంటివద్ద మనకోసం భార్యా పిల్లలు ఎదురు చూస్తున్నారనే విషయాన్ని గుర్తించుకోవాలని , మైనర్లకు వాహనాలు ఇస్తే కుటుంబ సభ్యులపై, వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని, తాగి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పనిసరి అని సూచించారు.

# వరంగల్ సభతో కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది.!

**పరిపాలనలో కాంగ్రెస్ వైఫల్యం... కెసిఆర్ పిలుపుతో లక్షలాదిమంది ప్రజానీకం నిరాజనం.**

**సభను సక్సెస్ చేసినందుకు ప్రజలకు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**



వనపర్తి ఏప్రిల్ 29 తీన్మార్ న్యూస్ : వరంగల్ వేదికగా చేపట్టిన రజతోత్సవ సభను సక్సెస్ చేసినందుకు ప్రజలకు పార్టీ నేతలకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరంగల్ సభతో కాంగ్రెస్ పార్టీ కి వణుకు పుట్టిందని ఆయన ఆరోపించారు. కుట్రలు కుతంత్రాలు దుష్ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు పరచలేక ప్రజల తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుంటుందని విమర్శించారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెలిసిపడిగా పలుకు వస్తున్న కుంటి సాకులు చెప్పి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు అన్నారు. సభకు వచ్చిన స్పందన చూసి ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తుందని ట్రాఫిక్ అదుపు చేయడంలో పోలీస్ అధికారులు ఫలమయ్యారని దాదాపు 20 కిలోమీటర్ల ట్రాఫిక్ స్తంభించి ప్రజలకు నానా ఇబ్బందులు పడ్డారని ఆయన మొక్కమని దీక్షతో లక్షలాదిమంది సభ ప్రాంగణానికి వచ్చి కేసీఆర్ కి అండగా నిలిచారని గుర్తు చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ అధ్యక్షుడు పలుసు రమేష్ గౌడ్ మీడియా కన్వీనర్ అశోక్, వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష**

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





వరంగల్ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం

వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఈ సభాముఖంగా రైతులైన

కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ గార్ల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించుటకు మంత్రిగారు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆచరణీయంగా అమలు చేస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆడపడుచులను ఉచితంగా ప్రయాణం కల్పించిందని, గృహలక్ష్మి పథకం ద్వారా ఐదు వందల రూపాయలకే సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల బీమా పెంపు, సన్న బియ్యం పథకం ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చి అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. రైతుల సన్న బియ్యం పంటకి 500 రూపాయలు బోనస్ ప్రకటించి రైతన్నకు నేస్తంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతో మంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. ఈ చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసమని అన్నారు.రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

**రహదారి భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ (వేగ నియంత్రికలు) లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు, బ్లింకర్లు, తెల్ల రంబుల్ స్ట్రిప్స్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఘనపూర్ (స్టేషన్) నుంచి పల్లగుట్ట క్రాస్ రోడ్స్ వరకు, అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, కోమల్ల టోల్ గేట్ తర్వాత దాబాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, బ్లింకర్ లను, హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల్లో, శివారు ప్రాంతాల్లో గల దాబాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, మైనర్ లు ద్విచక్ర వాహనం నడిపితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గల బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన గురుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్, న్యూ ఇండియా లెట్రిసి జిల్లాలో అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, అదేవిధంగా జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోని వయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు, DWO శిరీష, డిపిఓ దేవరాజ్, DIEO చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, ITDA తరపున ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 2025 నీట్ పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025కు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నీట్- 2025 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్-2025 పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి (582) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరికి జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లో గల ఏబీవీ డిగ్రీ కళాశాలలో (504) మంది అభ్యర్థులు, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో (78) మంది అభ్యర్థులతో మొత్తం (2) నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. అదే విధంగా పరీక్ష రాసే సమయానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అభ్యర్థులు హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**




**హైదరాబాద్, ఏప్రిల్ 29 :** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80 వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిన కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్డీఎస్ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్డీఎస్ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మిడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్డీఎస్ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

## పర్యాటకరంగంలో బలమైనపునాది వేశా: స్మితా

**హైదరాబాద్, ఏప్రిల్ 29 :** ఇటీవల బదిలీ వేటుకు గురై న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. భగవద్గీతలోని 'కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన' శ్లోకంతో ప్రారంభించి.. 'పర్యాటకంలో 4 నెలలు పనిచేశా. నా వంతు కృషి చేశాను!. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాం తాలకు దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ఒక బలమైన పునాదిని సృష్టిస్తుంది. పర్యాట క శాఖ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నించాను. లాజిస్టిక్స్ అండ్ ప్రణాళికకు పునాది వేశాను. ప్రపంచవ్యాప్త కార్యక్రమం కోసం.. ఇది కచ్చితంగా మరిన్నింటికి తలుపులు తెరుస్తుంది' అని స్మితా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్ పై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు- వేసింది. ఆమెను ఫైనాన్స్ కమిషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యుఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యుఎస్ ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం

**హాజరైన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గతవారంలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం తన నివాసంలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. పరిస్థితిని సమీక్షించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. త్రివిధ దళాధి పతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది (ఆర్మీ), అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి (నేవీ), అమర్ ప్రీత్ సింగ్ (ఎయిర్‌ఫోర్స్) సైతం హాజరయ్యారు.జాతీయ భద్రతాంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే కేబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ- బుధవారంనాడు కీలక సమావేశం జరుపనుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించనున్నారు. ఈ కీలక సమావేశానికి ముందుగానే మోదీ నివాసంలో త్రివిధ దళాధిపతులు, అజిత్ దోవల్ తదితరులు మంగళవారం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై ప్రధానమంత్రికి సోమవారంనాడు సుమారు 40 నిమిషాల పాటు- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానమంత్రికి వివరించారు.మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు, భద్రతపై సమీక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖకార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు.

# గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం స్వచ్ఛత సంరక్షణ పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించడం శ్రేష్ఠ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలలో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో వారి సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. రహిత గ్రామాలుగా వ్యర్థాల నిర్వహణ క్రమబద్ధీకరణ అంశాలు, సెగ్రిగేషన్చేయాలన్నారు. గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం, డంపింగ్ యార్డ్ నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్లు కమ్యూనిటీ మరుగుదొడ్లు, నిర్మించాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఏ ఓ విజయనిర్మల, డిఇఓ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, డి డి గ్రౌండ్ వాటర్ సురేష్, స్వచ్ఛభారత్ ఎస్బిఎంలు శ్రీమాన్, రవికుమార్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూతపడిన బార్‌లకు డ్రా పద్ధతిలో ఎంపిక







హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన నాలుగు 2బీ బార్ లకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ గాను వచ్చిన 491 దరఖాస్తు అభ్యర్థుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా నాలుగింటిని మంగళవారం ఎంపిక చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వచ్చిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో నాలుగు బార్ లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



కొత్తగూడ, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం ములుగు జిల్లా కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం తండాలోని ఐదేళ్ల కి ఒకసారి జరుపుకునే దుర్గమ్మ తల్లి దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఈ సందర్భంగా బడే నాగు జ్యోతి మాట్లాడుతూ రామన్నగూడెం తండా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు బాగా కురవాలని దేవుని ప్రార్థించానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, మాజీ ఎంపిటిసి నన్ బోతుల స్వప్న లింగన్న, మాజీ సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్, వాసం వెంకన్న కాసర్ల సాంబయ్య, లెక్కలపల్లి శ్రీను, బొల్లు రవి, గొర్రె అంచు, బంగారి నరేష్, రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్, ఉప సర్పంచ్ తాడూరి ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దయాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు మరోసారి పరీక్షలకు అవకాశం కల్పించాలి




హనుమకొండ కేయు, ఏప్రిల్ 29 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గతంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మరోసారి సప్లమెంటరీ పరీక్షకు అవకాశం కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి కోరారు. మంగళవారం కేయూ పరిపాలన భవనంలో డిగ్రీ పరీక్షలకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రంకు వినతి పత్రం అందజేశారు. కేయూ పరిధిలో సంవత్సరం ఆధారంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు పరీక్షలు రాయడం కోసం యూనివర్సిటీ అవకాశం ఇచ్చిందని, చాలామంది విద్యార్థులకు ఎక్కువ గ్యాప్ రావడం వలన, తక్కువ సమయం ఉండడంతో, సరిగ్గా ప్రిపేర్ కాలేక పోవడం వలన ఎక్కువమంది ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని, చాలామంది విద్యార్థులు మారుమూల గ్రామాల్లో ఉండటం వలన సరైన మెటీరియల్ దొరకక చదవలేక పోయారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంవత్సరం ఆధారంగా చదివిన విద్యార్థులకు మరోసారి సప్లమెంటరీ పరీక్షకు అవకాశం ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. రిజిస్టర్ ను కలిసిన వారిలో బొక్క ప్రవర్తన, విజయ్ వర్మ పాల్గొన్నారు.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు



- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీట్వీట్ దేనికి సందేశం
- మండిపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 29:** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

## ముగ్గురు కార్మికుల దుర్మరణం

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 29 :** జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరు మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

## రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

## భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

**వరంగల్, ఏప్రిల్ 29:** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి




అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

- షహిమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
- లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హాషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు టెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో



తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించ్చుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

## రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, ఏప్రిల్ 29 :** డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.. హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు అలవాటు-పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.

## మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్

ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిప్టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్దన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టుకున్నాడు.. ।ష కమ్యూనిటీ ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

## 7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# కర్రెగుట్ట చుట్టూ మందుపాతరలు

## ఆచితూచి అడుగేస్తున్న బలగాలు



**ములుగు, ఏప్రిల్ 29:** తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఎనిమిది రోజులుగా కేంద్ర బలగాలు కర్రెగుట్ట అడవులను తమ ఆధీనంలోకి తీసుకొని మావోయిస్టుల కోసం అన్వేషిస్తున్నాయి. వేలాది కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను నిరంతరంగా చేపడుతున్నాయి. సుమారు వెయ్యి మంది మావోయిస్టులు కర్రెగుట్టల్లోని సొరంగాలలో ఉన్నారనే సమాచారం మేరకు కూంబింగ్ బలగాలు ఆ దిశగా వేట కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని చత్తీస్‌గఢ్ పోలీసులు ధ్రువీకరించారు. అయితే, కర్రెగుట్టల చుట్టూ మావోయిస్టులు భారీగా మందుపాతరలు అమర్చడంతో కూంబింగ్ ఆపరేషన్ ఆలస్యమవుతోందని తెలుస్తోంది. మావోయిస్టులు అమర్చిన సుమారు 100కు పైగా బాంబులను కేంద్ర బలగాలు నిర్వీర్యం చేసినట్లు- సమాచారం. మావో యిస్టులు బీరు బాంబులను సైతం అమర్చగా వాటిని చూసిన కేంద్ర బలగాలు ఆశ్చర్యం వ్యక్తం పరుస్తున్నట్లు- తెలుస్తోంది. కర్రెగుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు- జోరుగా ప్రచారం జరుగుతుండటంతో కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి.



# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి!

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్ధతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషీమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్ఛిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# స్పైవేర్ వినియోగిస్తే తప్పేముంది




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే, అది ఎలా, ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్‌ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

# నేడు కేబినేట్ భద్రతా వ్యవహారాల భేటీ

- పహల్గామ్ ఘటన.. పరిణామాలపై చర్చ
- భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ ఒకసారి భేటీ అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ-సమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

## అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా?!

### మోడీ తీరుపై మండిపడ్డ జైరామ్ రమేశ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోడీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు సోమవారం ప్రధాని మోడీ లేఖ రాశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. ఈ క్లిష్ట సమంయలో,. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా ఉంటామని భారతదేశం చూపాల్సి వుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత పార్లమెంట్ సెషన్ దాడిపై ఉమ్మడి వైఖరిని వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉంటుందని, పరిస్థితిని ఎదుర్కొనే సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తుందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. ఐక్యత, సంఘీభావంపపై ప్రతిపక్షాల నమ్మకాలు ఈతరుణంలో అత్యవసరమని గుర్తించారు.

## హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

### దుబాయ్ మీదుగా పాక్ పకు పయనం

**హైదరాబాద్, ఏప్రిల్ 29 :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

# రేసులో రైడర్స్..

### రాణించిన రఘువంశీ, రింకూ
### ఢిల్లీపై కోల్‌కతా ఉత్కంఠ విజయం
### నరైన్, వరుణ్ విజృంభణ




ఢిల్లీ: ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాకు బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (32 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), రింకూ సింగ్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో 190/9 పరిమితమైంది. డుప్లెసిస్(62), అక్షర్‌పటేల్(43)రాణించారు. నరైన్(3/29), వరుణ్ చక్రవర్తి(2/39)..ఢిల్లీ పతనాన్ని శాసించారు.

**ఢిల్లీ ధమాల్:**

భారీ ఛేదనలో ఢిల్లీకి ఇన్నింగ్స్ రెండో బంతికే షాక్ తగిలింది. అనుకుల్ బౌలింగ్‌లో పొరెల్ (4) మిడాఫ్ వద్ద రసెల్ చేతికి చిక్కాడు. కరుణ్ నాయర్ (15), కేఎల్ రాహుల్ (7) కూడా నిరాశపరిచారు. కానీ డుప్లెసిస్ ధాటిగా ఆడాడు. మూడు బౌండరీలతో హర్షిత్‌కు స్వాగతం పలికిన డుప్లెసిస్.. వరుణ్ 8వ ఓవర్లో 4, 4, 6 దంచాడు. డుప్లెసిస్‌కు అక్షర్ జతకలవడంతో ఢిల్లీ స్కోరు వేగం ఊపందుకుంది. 31 బంతుల్లో అర్ధశతకం పూర్తిచేసుకున్న డుప్లెసిస్.. అదే జోరును కొనసాగించాడు. వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించిన ఈ ద్వయం ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా ఆడింది. 42 బంతుల్లోనే 76 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని నరైన్ 14వ ఓవర్లో విడదీశాడు. ఒకే ఓవర్లో అక్షర్‌తో పాటు స్టబ్స్(1)ను ఔట్ చేసి కోల్‌కతాను పోటీలోకి తీసుకొచ్చాడు. అప్పటి వరకు లక్ష్యం వైపు సాఫీగా సాగిన ఢిల్లీని డుప్లెసిస్‌ను ఔట్ చేయడం నరైన్ మళ్లీ దెబ్బకొట్టాడు. ఈసారి తన వంతు అన్నట్లు వరుణ్ 18వ ఓవర్‌లో వరుస బంతుల్లో అశుతోష్(7), స్టార్క్(0)ను ఔట్ చేసి కోల్‌కతా విజయానికి బాటలు వేశాడు. ఆఖర్లో విప్రాజ్ నిగమ్(38) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది.

**కోల్‌కతా దూకుడు**

మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన కోల్‌కతా ఇన్నింగ్స్ ఆసాంతం దూకుడు మంత్రాన్ని జపించింది. ఢిల్లీ ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలనే పక్కా ప్రణాళికతో బరిలోకి దిగిన ఆ జట్టు.. ఆరంభం నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడింది. ఆ




జట్టులో ఒక్క బ్యాటర్ కూడా అర్ధశతకం సాధించకపోయినా ప్రత్యర్థి ఎదుట 205 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం విశేషం. ఓపెనింగ్ జోడీ గుర్బాజ్ (12 బంతుల్లో 26, 5 ఫోర్లు, 1 సిక్స్), నరైన్ (16 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) క్రీజులో ఉన్నది కొద్దిసేపే అయినా మెరుపులు మెరిపించి 3 ఓవర్లకే 48 రన్స్ జోడించారు. రెండో ఓవర్ వేసిన చమీర బౌలింగ్‌లో నరైన్ 6, 4, 6 బాదగా గుర్బాజ్ ఓ ఫోర్ కొట్టడంతో మొత్తంగా 25 పరుగులొచ్చాయి.

స్టార్క్ మూడో ఓవర్లో 4, 4, 6తో రెచ్చిపోయిన గుర్బాజ్.. వికెట్ల వెనుకాల పొరెల్ డైవింగ్ క్యాచ్‌తో ఔట్ అయ్యాడు. రహానే వచ్చీ రాగానే స్టార్క్ బౌలింగ్‌లో 6, 4తో పాటు ముకేశ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు దంచేయడంతో పవర్ ప్లేలో కోల్‌కతా 79/1గా నిలచింది. కానీ నాలుగు బంతుల వ్యవధిలో నరైన్, రహానే పెవిలియన్ చేరారు. వెంకటేశ్ అయ్యర్ (7) మళ్లీ విఫలమైనా రఘువంశీతో జతకలిసిన రింకూ.. స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. విప్రాజ్ బౌలింగ్‌లో రఘువంశీ రెండు సిక్సర్లు బాదగా 15వ ఓవర్లో రింకూ రెండు బౌండరీలు, ఓ సిక్స్‌తో కుల్‌దీప్‌ను శిక్షించాడు. ఐదో వికెట్‌కు 61 రన్స్ జోడించిన ఈ జోడీ కూడా వెంటవెంటనే పెవిలియన్‌కు చేరింది. ఆఖర్లో రసెల్ మెరుపులు మెరిపించాడు.

**సంక్షిప్త స్కోర్లు**

కోల్‌కతా: 20 ఓవర్లలో 204/9 (రఘువంశీ 44, రింకూ 36, స్టార్క్ 3/43, అక్షర్ 2/27)బీ

ఢిల్లీ: 20 ఓవర్లలో 190/9(డుప్లెసిస్ 62, అక్షర్ 43, నరైన్ 3/29, వరుణ్ 2/39)

# వైభవ్ ఖాతాలో పలు ప్రపంచ రికార్డులు

టైటాన్స్ పై మెరుపు సెంచరీ సాధించిన రాజస్థాన్ రాయల్స్ టీనేజర్ వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) పలు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టాడు. టీ20 ఫార్మాట్లో అత్యంత పిన్న వయసులో సెంచరీ చేసిన ప్లేయర్ గా నిలిచాడు. గుజరాత్ పై 14 ఏళ్ల 32 రోజుల వయసులో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో ఇండియాకే చెందిన విజయ్ జోల్ (18 ఏళ్ల 118 రోజులు) పేరిట ఉన్న రికార్డును తిరగ రాశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో భాగంగా మహారాష్ట్ర తరపున విజయ్ ఈ సెంచరీని సాధించాడు. భారీ తేడాతో ఈ రికార్డును వైభవ్ కొల్లగొట్టడం విశేషం. దాదాపు 4 ఏళ్ల 86 రోజుల తేడాతో ఈ రికార్డ్ను తన కైవసం చేసుకున్నాడు. అలాగే ఐపీఎల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఇండియన్ ప్లేయర్ గాను వైభవ్ రికార్డులకెక్కాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో యూసుఫ్ పఠాన్ (37 బాల్స్) ముంబై ఇండియన్స్ పై చేసిన రికార్డును తిరగ రాశాడు. ఓవరాల్ గా ఈ అత్యంత ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇక ఐపీఎల్లో అత్యంత పిన్న వయస్కులో సెంచరీ చేసిన రికార్డును కూడా వైభవ్ తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు మనీశ్ పాండే (19 ఏళ్ల 253 రోజులు) పేరిట ఉండేది. తాజా ప్రదర్శనతో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే టీ20ల్లో ఫిఫ్టీ చేసిన యంగెస్ట్ ప్లేయర్ గాను రికార్డులకెక్కాడు. గతంలో ఈ రికార్డు అఫ్గానిస్థాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ కుమారుడు మసన్ ఐసాకిల్ పేరిట ఉండేది. తను 15 ఏళ్ల 360 రోజుల వయసులో ఆఫ్ఘాన్ లోకల్ లీగ్ అయిన స్పాగీజా లీగ్ లో ఈ రికార్డును నమోదు చేశాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సూర్యవంశీ.. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో ఒక్కసారిగా టాప్ గేర్ లోకి వెళ్లాడు. వెటరన్ ఇషాంత్ శర్మ బౌలింగ్ లో ఏకంగా 28 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సిక్సర్లు, 2 ఫోర్లు ఉండటం విశేషం. ఇక ఆ 10వ ఓవర్ వేసిన అరంగేట్ర ఆటగాడు కరీం జనత్ వేసిన ఓవర్లో ఏకంగా 30 పరుగులు పిండుకున్నాడు. ఇక 35 బంతుల్లో సెంచరీ చేశాక ఆఖరికి ప్రసిధ్ కృష్ణకు వికెట్ సమర్పించుకున్నాడు. మొత్తం మీద ఈ మ్యాచ్ ద్వారా రాయల్స్ తిరిగి విజయాల బాట పట్టింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మహీషా తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం సూర్యవంశీ జోరుతో ఛేదనలో రాయల్స్ కేవలం 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి సునాయాస



విజయం సాధించింది.

### వైభవ్ కు ద్రావిడ్, లక్ష్మణ్ తోడ్పాడు

అతి పిన్న వయసులో ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇవ్వడం తోనే రికార్డుల వేట మొదలుపెట్టాడు రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశి. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ 101 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 35 బంతుల్లోనే అద్భుత శతకం సాధించి ఔరా అనిపించాడు. వైభవ్ సూర్యవంశీ ఇంతటి పేరు సాధించడం, గుర్తింపు దక్కించుకోవడంలో ఇద్దరి కృషి దాగి ఉంది. వైభవ్ విజయం వెనుక రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, సన్ రైజర్స్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ తోడ్పాడు ఉంది. %శ్రూా%లో డెబ్యూ మ్యాచ్‌లోనే వైభవ్ సూర్యవంశి సిక్స్ తో కెరీర్ మొదలుపెట్టాడు. విధ్వంసక ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. మొన్న అరంగేట్రంలో తొలి బంతికే సిక్స్ కొట్టిన చిచ్చరపిడుగు 34 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకుముందు అండర్-19 టోర్నమెంట్‌లో అవకాశం దక్కిన సమయంలో తొలి మ్యాచ్ అనంతరం ఆనంద భాష్పాలు రాల్చాడు. వైభవ్ సూర్యవంశీ టాలెంట్ మొదట గుర్తించింది వీవీఎస్ లక్ష్మణ్. .అండర్-19 వన్డే ఛాలెంజర్ టోర్నమెంట్‌లో ఇండియా %దీ% జట్టు తరఫున ఆడుతూ 36 పరుగులు చేసి వైభవ్ సూర్యవంశీ ఔటయ్యాక భావోద్వేగానికి లోనయ్యాడు, డ్రెస్సింగ్ రూమ్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆ సమయంలో వీవీఎస్ లక్ష్మణ్ యువ సంచలనం వైభవ్ ను కలిసి మాట్లాడాడు. క్రికెటర్ ఎలా ఉండాలి, అతడి నుంచి జట్టు ఏం కోరుకుంటుందో చెప్పాడు. వైభవ్ కోచ్ మనోజ్ ఓజా స్పోర్ట్‌స్టార్‌తో ఇలా ఉన్నారు. వైభవ్ ఆ మ్యాచ్‌లో వైభవ్ 36 పరుగులకు ఔట్ అయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏడుస్తున్నప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ అతన్ని చూసి ఓదార్చాడు. మేం కేవలం పరుగులు చేయడం మాత్రమే కాదు, దీర్ఘకాలం ఆడే నైపుణ్యం ఉన్న ఆటగాళ్ల గురించి నిత్యం అన్వేషిస్తుంటాం అని చెప్పాడు. మంచి నైపుణ్యం ఉందని, సామర్థ్యాన్ని మెరుగు పరుగుకోవాలని సూచించాడు. త్వరలోనే %దీజజ×% నుంచి సీనియర్ జట్టుకు అవకాశం లభిస్తుందని వైభవ్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చాడు. అండర్ 19 ఆడే టైంలో వైభవ్ వయసు కేవలం 13ఏళ్లే. దాంతో నెక్స్ట్ లెవల్ కి వెళ్లటానికి ఇబ్బందులు ఎదురువుతుంటే అప్పుడు నేషనల్ క్రికెట్ అకాడమీ ఛైర్మన్ లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లారు కోచ్ బ్రజేష్ ఝా. అదే అతడికి టర్నింగ్ పాయింట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు బాలుడు వైభవ్ సూర్యవంశి పేరును వీవీఎస్ లక్ష్మణ్ సిఫార్సు చేశాడు. మంచి టాలెంటెడ్ అని, సానపెడితే మరిత ఎదుగుతాడని.. అవకాశం ఇవ్వాలని సూచించాడు. లక్ష్మణ్ మాటలను పరిగణనలోకి తీసుకున్న ద్రావిడ్.. వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ వీడియోలు, షాట్ సెలక్షన్ గమనించారు. గత ఏడాది చివర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్తాన్ రాయల్స్ కొనుగోలు చేయడానికి ఒప్పించాడు. వైభవ్ ప్రారంభ మ్యాచ్‌లలో ఆడలేదు, అతనికి మొదటి అవకాశం ఎప్పుడిస్తారు అనే దానిపై ద్రవిడ్ స్పందించాడు. “వైభవ్ మ్యాచ్ ఆడటం లేదు కానీ, మ్యాచ్ కోసం మంచి శిక్షణ తీసుకుంటున్నాడు. టాలెంట్ ఉన్న క్రికెటర్ గా ఎదుగుతాడు. పెద్ద క్రికెట్ వాతావరణానికి అలవాటు పడుతున్నాడు. అతడికి మరికొంత సమయం ఇస్తున్నాం. త్వరలోనే వైభవ్ మ్యాచ్ ఆడతాడని ద్రావిడ్ ఇటీవల చెప్పారు. సరైన సమయం చూసి అతడ్ని ప్లేయింగ్ 11కి సెలక్ట్ చేస్తాం. ఈ విషయంలో మాకు ఏ భయం, సందేహం లేదు. టీం కోసం ఎలా ఆడాలి, పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ద్రావిడ్ నుంచి శిక్షణ తీసుకున్న వైభవ్ రాజస్థాన్ టీం తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. 14 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ 1.1 కోట్ల రూపాయలకు వేలంలో తీసుకుంది. ఇటీవల తుది జట్టులో ఛాన్స్ కాగా, టోర్నమెంట్‌లో ఆడిన 3 మ్యాచ్‌లలో మొత్తం 151 పరుగులు చేశాడు. %శ్రూా% చరిత్రలో అత్యంత వేగంగా శతకం చేసిన రెండో బ్యాటర్ గా, భారత్ నుంచి ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో భారీ టార్గెట్ ముందున్నా కేవలం 35 బంతుల్లో శతకం సాధించి ఔరా అనిపించాడు.




# మహిళల ట్రై సిరీస్ లో భారత్ వరుసగా రెండో విజయం

మహిళల ట్రై సిరీస్?లో భారత్ వరుసుగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్?లో టీమ్‌ఇండియా 15 పరుగుల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల ఛేదనలో సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. తంజీమ్ బ్రిట్స్ (101) సెంచరీ వృథా అయ్యింది. టీమ్‌ఇండియా బౌలర్లలో స్నేహ్ రానా 5 వికెట్లతో సఫారీ జట్టును శాసించింది. అరుంధతి, చరని, దీప్తి శర్మ, తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఛేదనను సౌతాఫ్రికా ఘనంగా ఆరంభించింది. ఓపెనర్లు లారా (43), తంజీమ్ (109) తొలి వికెట్?కు 140 పరుగులు జోడించారు. ఈ దశలో ఆశల్లేని స్థితిలోంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. లారాను దీప్తి శర్మ పెవిలియన్ చేర్చి టీమ్‌ఇండియాకు తొలి బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత స్నేహ్ రానా సౌతాఫ్రికాను బ్యాటింగ్?ను కుప్ప కూల్చింది. ఏకంగా ఐదు వికెట్లు దక్కించుకుంది. భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండా చూసుకున్న బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి భారత్?కు సంచలన విజయం అందించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతీకా రావల్ (78) ఫామ్ కొనసాగిస్తూ మరో హాఫ్ సెంచరీ చేసింది. హర్మన్ ప్రీత్ (41), జెమీమా (41), స్మృతి మంధాన (36), హర్లీన్ (29), రిచా ఘోష్ (24) రాణించారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, ఖానా, క్లాస్, డి క్లెర్క్, అన్నెరీ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్?లో టీమ్‌ఇండియా ఆడిన రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గింది. తాజా విజయంతో భారత్ పట్టికలో 4 పాయింట్లతో టాప్?లో ఉంది. తదుపరి మ్యాచ్? మే 04న శ్రీలంకతో తలపడాల్సి ఉంది.

# ముంబైను చూసి మిగతా జట్లు భయపడాల్సిందే!

### మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా




ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తన శక్తిమంతమైన ఆటతీరుతో మళ్లీ సంచలనం సృష్టిస్తోంది. వాంఖడే స్టేడియంలో జరిగిన 45వ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ (%యా+%) పై ఘన విజయం సాధించి, వరుసగా ఐదవ విజయం నమోదు చేసింది. ఈ విజయంతో వారు పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి దూసుకెళ్లారు. ఈ విజయాల పరంపర మిగతా జట్లపై ఒత్తిడిని పెంచుతుందని మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా అభిప్రాయపడ్డాడు. ఆయన తన వ్యాఖ్యల్లో ముంబై జట్టును పొగడ్తలతో ముంచెత్తుతూ, “ప్రతి జట్టు ముంబై ఇండియన్స్‌ను చూసి భయపడాలి,” అని తేల్చిచెప్పాడు. జియో హాట్‌స్టార్‌లో మాట్లాడుతూ చావ్లా, ముంబై ఇండియన్స్ జట్టులో మొదటి నుండి పదకొండవ నంబర్ వరకు మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాళ్లు ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ర్యాన్ రికెల్టన్ హాఫ్ సెంచరీపై ప్రశంసలు కురిపిస్తూ, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ ‘ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్’గా ఎలా ప్రభావం చూపించాడో వివరించాడు. అలాగే విల్ జాక్స్ రెండు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌పై నిర్ణయాత్మక మలుపు తిప్పిన విధానాన్ని కూడా ప్రస్తావించాడు. “బుమ్రా వంటి ఆటగాడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చి, ఆ తర్వాత జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తే, ఆ జట్టు మామూలు జట్టు కాదు,” అంటూ చావ్లా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. హార్దిక్ పాండ్యా నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ ఇప్పుడు సరైన సమయంలో టోర్నమెంట్‌లో తళుక్కుమంటోంది. చావ్లా ప్రకారం, ఈ జట్టు అన్నింటి కంటే ముందు గెలవడం ఎలా అనే విషయాన్ని తెలుసుకుంటోంది. అతని మాటల్లో, “హార్దిక్ చేస్తున్నది జట్టుకు కలిసొస్తోంది. ఆ ప్లేయింగ్ %శ×%లో చాలా మంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. ముంబై ఇండియన్స్ రోల్‌లో ఉన్నప్పుడు, మిగతా జట్లు వారిని చూసి భయపడాల్సిందే.” ఇది మాత్రమే కాదు, గత రెండు మ్యాచ్‌లలో రోహిత్ శర్మ కూడా తన అనుభవంతో మంచి శురువు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ ఆరు విజయాలు, నాలుగు ఓటములతో 10 జట్లలో మూడవ స్థానంలో ఉంది. ఇప్పుడు వారు మే 1న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కొననున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుండగా, ముంబై ఇంకొక విజయంతో తమ గెలుపు పరంపర కొనసాగించాలనుకుంటోంది. వారి ప్రస్తుత ఫామ్, ఆటగాళ్ల సానుకూల స్థితిగతులు చూస్తే, మిగతా జట్లకు ఇది నిజమైన పరీక్షగా మారనుంది.

# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్

## 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన



ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రుర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగస్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

# హిట్-3తో వస్తున్న నాని

హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయొలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి థండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.






# నెవ్వర్ బిఫోర్ అనేలా స్పై పాప గ్లామర్ ఎటాక్..


తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ ఐశ్వర్య మెనన్ సోషల్ మీడియాలో మళ్లీ హాట్ టాపిక్ అవుతోంది. తెల్లటి టాప్, షార్ట్ ప్యాంట్‌లో స్టన్నింగ్ లుక్‌తో పోజులిచ్చిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. 'గ్రేస్ ఇన్ ఎవరీ గ్లాన్స్, పీస్ ఇన్ ఎవరీ బ్రీత్' అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ స్టిల్స్‌కి అభిమానుల నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. ఐశ్వర్య మెనన్ కెరీర్ విషయానికి వస్తే.. 2012లో తమిళ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తరువాత కేవలం గ్లామర్‌కు పరిమితం కాకుండా, ప్రామాణికమైన పాత్రలతోనూ మెప్పిస్తోంది. కన్నడ తెలుగులో నటించి ఆకట్టుకుంది. తెలుగులో ఆమధ్య స్పై, భజే వాయు వేగం వంటి సినిమాలలో మంచి పాత్రలు చేసింది. అయితే ఆమెకు భారీ మార్కెట్ ఉండకపోయినా, తన సొగసుతో, హావభావాలతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది.

తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో ఆమె చూపించిన స్టైలింగ్, హేర్‌స్టైల్, ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ పర్‌ఫెక్ట్‌గా ఉండటమే కాకుండా, యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తెల్లటి కాస్ట్యూమ్‌లో ఆమె చూపించిన క్యాషువల్ యెట్ గ్లామరస్ లుక్‌కి వావ్ అంటున్నారు నెటిజన్లు. నేచురల్ లైటింగ్‌లో తీసిన ఈ ఫోటోలు ఐశ్వర్య మెనన్ అందాన్ని మరో లెవెల్‌లో చూపిస్తున్నాయనడం అతిశయోక్తి కాదు.



# అభిమానులకు సమంత సలహా..!

తాము ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ తో చిట్ చాట్ చేసే కొంతమంది హీరోయిన్స్ ఉంటారు. అలాంటి వారిలో మన సౌత్ స్టార్ హీరోయిన్ సమంత కూడా ఉంటుంది. నిన్న తన బర్త్ డే సందర్భంగా తనకు విషెష్ చెప్పిన అందరికీ తిరిగి రిప్లై ఇచ్చింది సమంత. ఓపికగా తన ఫ్రెండ్స్ పెట్టిన మెసేజ్ లు అన్నిటికీ ఆన్సర్ ఇచ్చింది. ఇక ఫ్యాన్స్ కి కూడా సమంత తన కృతజ్ఞతలు తెలిపింది. అంతేకాదు అభిమానులతో కొద్దిసేపు చిట్ చాట్ కూడా చేసింది. కొంతమంది ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్ ఇచ్చింది. ఒక అభిమాని సమంతని వెరైటీ ప్రశ్న అడిగాడు.. ఇంతకీ అతను ఏం అడిగాడు అంటే ప్రేమికులు టాటూ వేయించుకోవడం పై మీ అభిప్రాయం చెప్పండి అన్నాడు.. దానికి సమాధానంగా సమంత ప్రేమించుకుంటే ప్రేమించుకోండి కానీ ఈ టాటూలు మాత్రం వద్దని అంటుంది. ఈ విషయంలో కచ్చితంగా జాగ్రత్త వహించండి అంటుంది సాం. సమంత చెప్పిన ఈ టాటూ ఫిలాసఫీని భూతద్దం పెట్టి వెతికేస్తున్నారు నెటిజన్లు. సమంత ఇప్పుడు సింగిల్ గా ఉంటుంది. స్టార్ హీరోతో పెళ్లి విడాకులు ఆమె లైఫ్ మీద ఎఫెక్ట్ చూపించాయి. అందువల్ల సమంత అనారోగ్యపాలైంది. ఐతే సమంత ఇదివరకు టాటూల విషయంలో చాలా ఆసక్తి చూపించేది. అంతేకాదు తన చేతికి ఒక టాటూ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉండేది. సమంతకు టాటూలు అంటే ఇష్టం. కానీ ఇప్పుడు మాత్రం తన ఫ్యాన్స్ కి టాటూలు వేయించుకోకండి అంటుంది. అంటే ఎవరికోసమైతే మనం టాటూ వేయించుకుంటామో ఆ మనిషి మనతో లేకపోతే ఆ టాటూ చూసినప్పుడల్లా అతను గుర్తుకొస్తాడు. సమంత కూడా అందుకే తన ఫ్యాన్స్ కి టాటూలు గట్రా వద్దు.. ఆ విషయంలో జాగ్రత్త వహించండి అని చెప్పుకొచ్చింది. ఐతే సమంత ఇచ్చిన ఆన్సర్ కి ఆమె ఎవరిని ఉద్దేశించి.. ఏ ఆలోచనతో అలా అన్నది అని రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఇక సమంత సినిమాల విషయానికి వస్తే తొలిసారిగా సమంత నిర్మాతగా మారి చేస్తున్న శుభం సినిమా మే 9న రిలీజ్ అవుతుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సమంత కూడా ఒక స్పెషల్ రోల్ చేసిందని తెలిసిందే.



సుప్రీత.. ఏంటీ అందం..



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463